www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
కర్నూలు, నంద్యాల జిల్లా
వైయస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లా

# ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డులో 'షాడో పాలన'కు తావులేదు

**చైర్మన్ భర్త జోక్యం సహించం: వైస్ చైర్మన్ ఆదూరి విజయ్ కృష్ణ**



**ఆదోని,జూలై 14.అక్షర టైమ్స్:-** ఆదోని మార్కెట్ యార్డులో అనధికార వ్యక్తుల పెత్తనం సాగనివ్వబోమని, చైర్మన్ భర్త పేరుతో పరిపాలన నడవదని మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ ఆదూరి విజయ్ కృష్ణ స్పష్టం చేశారు. మార్కెట్ యార్డులో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శనివారం జరిగిన సాధారణ సమావేశానికి ఎమ్మెల్యే డాక్టర్ పి.వి. పార్థసారథి హాజరుకావడాన్ని జీర్ణించుకోలేక కొందరు అసత్య ప్రచారాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఇటీవల చైర్మన్ శారద, ఆమె భర్త శంకర్ నిర్వహించిన విలేకరుల సమావేశం వాస్తవాలను వక్రీకరించే ప్రయత్నమేనన్నారు. చైర్మన్‌ను తాము ఎక్కడా అవమానించలేదని, ఆమె గౌరవాన్ని దిగజార్చే వ్యాఖ్యలు చేసినది ఆమె భర్త శంకరేనని ఆరోపించారు. ఎమ్మెల్యే పార్థసారథిపై నిరాధార ఆరోపణలు చేస్తూ కూటమి ప్రభుత్వ ప్రతిష్ఠను దెబ్బతీయాలని కొందరు ప్రయత్నిస్తున్నారని అన్నారు. ప్రజాప్రతినిధులపై వ్యక్తిగత అజెండాలతో బురదజల్లే చర్యలను సహించబోమన్నారు. మార్కెట్ యార్డులో శంకర్‌కు ఎలాంటి అధికార హోదా లేదని, చైర్మన్ భర్త అనే పేరుతో పాలకమండలి వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం సరికాదన్నారు. అధికారులు, సిబ్బంది, పాలకమండలి సభ్యులు అనధికార వ్యక్తుల ఆదేశాలకు లోబడాల్సిన అవసరం లేదని హెచ్చరించారు. మార్కెట్ యార్డులో కుటుంబ పాలన, షాడో పాలనకు తావులేదని, చట్టబద్ధమైన పరిపాలన మాత్రమే కొనసాగుతుందన్నారు. లైసెన్స్ రెన్యువల్‌లు, కొత్త లైసెన్స్‌ల మంజూరులో అవకతవకలు జరిగాయనే ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో పూర్తి విచారణ జరిగే వరకు సంబంధిత ప్రతిపాదనలను పెండింగ్‌లో ఉంచినట్లు తెలిపారు. అవినీతికి అవకాశం కల్పించే నిర్ణయాలను ఆమోదించబోమన్నారు. రైతులు, వ్యాపారులు, కమిషన్ ఏజెంట్ల ప్రయోజనాల పరిరక్షణకే ప్రాధాన్యం ఇస్తామని, మార్కెట్ యార్డును కొందరి వ్యక్తిగత అడ్డాగా మార్చే ప్రయత్నాలను అడ్డుకుంటామని హెచ్చరించారు. అనధికార జోక్యం కొనసాగితే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు కేందోలె రత్నాభాయి, రామకృష్ణ, శ్రీనివాస ఆచారి, కమిషన్ ఏజెంట్స్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి మహదేవ్, కార్యవర్గ సభ్యుడు గోపి తదితరులు పాల్గొన్నారు.

# వెలాసిటీ జూనియర్ బాయ్స్ కాలేజీలో ఆత్మహత్యల నివారణ, బాలల రక్షణపై అవగాహన సదస్సు



**నంద్యాల,జులై 14.అక్షర టైమ్స్:-** స్థానిక పద్మావతి నగర్ పరిధిలోని వెలాసిటీ జూనియర్ బాయ్స్ కాలేజీలో విద్యార్థుల మానసిక ఉల్లాసం, ఆత్మహత్యల నివారణ మరియు బాలల హక్కుల పరిరక్షణే ధ్యేయంగా జిల్లా బాలల రక్షణ విభాగం (DCPU) మరియు చైల్డ్ హెల్ప్‌లైన్ (CHL) సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం ఒక ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఐజూఖ ప్రొటెక్షన్ ఆఫీసర్ శ్రీనివాసులు, కౌన్సిలర్ సునీల్ కుమార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. నేటి ఆధునిక కాలంలో విద్యార్థులు చదువుల ఒత్తిడి, పరీక్షల భయం, మరియు చిన్నచిన్న భావోద్వేగ సమస్యల వల్ల తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఏ సమస్యకూ ఆత్మహత్య పరిష్కారం కాదని, మానసిక ఒత్తిడి ఎదురైనప్పుడు అధైర్యపడకుండా నిపుణుల సహాయం తీసుకోవాలని సూచించారు.

**ఉచిత హెల్ప్‌లైన్ నంబర్లపై అవగాహన:**

విద్యార్థులు అత్యవసర సమయాల్లో మరియు మానసిక ఆందోళనలో ఉన్నప్పుడు సంప్రదించాల్సిన పలు ప్రభుత్వ ఉచిత హెల్ప్‌లైన్ నంబర్ల గురించి ఈ సందర్భంగా సిబ్బంది విస్తృతంగా వివరించారు:

**14416 (టెలి-మానస్):** తీవ్రమైన మానసిక ఒత్తిడి, ఆందోళన లేదా ఆత్మహత్య ఆలోచనలు ఉన్నప్పుడు ఈ నంబర్‌కు ఫోన్ చేసి 24 గంటలూ ఉచితంగా మానసిక నిపుణుల (Psychologists) ద్వారా కౌన్సిలింగ్ పొందవచ్చని, ఇక్కడ మాట్లాడే విషయాలు పూర్తిగా రహస్యంగా ఉంచబడతాయని తెలిపారు.

**1098:** బాలల సంరక్షణ, రక్షణ, మరియు చైల్డ్ లేబర్ నివారణకు ఈ నంబర్ పనిచేస్తుందని వివరించారు.

**181:** మహిళలు మరియు బాలికల రక్షణ, భద్రత కోసం ఈ హెల్ప్‌లైన్ ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

బాల్య వివాహాల నిరోధక చట్టం (PCMA Act):

కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహాల నిరోధక చట్టం (PCMA Act) గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. చిన్న వయసులోనే వివాహాలు చేయడం వల్ల ముఖ్యంగా కౌమారదశలో ఉన్న పిల్లలు తీవ్ర శారీరక, మానసిక హింసకు గురవుతారని, ఆ భరించలేని ఒత్తిడి కారణంగానే చాలా మంది ఆత్మహత్యల వైపు అడుగులు వేస్తున్నారని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేశారు. బాల్య వివాహాలను అడ్డుకోవడం ద్వారా ఎంతో మంది పిల్లల భవిష్యత్తును, ప్రాణాలను కాపాడవచ్చని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వెలాసిటీ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీనివాస రావు, ఐజూఖ అవుట్ రీచ్ వర్కర్లు లక్ష్మీదేవి, సునంద కుమారి, చైల్డ్ హెల్ప్‌లైన్ కో-ఆర్డినేటర్ రాజా హుస్సేన్ మరియు కాలేజీ లెక్చరర్లు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కంపు కొడుతున్న బ్రహ్మంగారిమఠం

**నిద్రమత్తులో పంచాయితీ.మండల అభివృద్ధిఅధికారులు**

**పరిసరాలనుచూసి చిదరించుకుంటున్న యాత్రికులు భక్తాదులు**

**సిపిఎం మండలకమిటీ ఆధ్వర్యంలో పర్యటన**





**బ్రహ్మంగారిమఠం,జూలై 14.అక్షర టైమ్స్:-** పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ,మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి గుడికి ఉత్తర భాగంలో ఉన్న వంక మురుగునీరు, వ్యర్థాలతో నిండిపోయి ఉందని వెంటనే దీనిని శుభ్రం చేయాలని సిపియం మండల కమిటీ డిమాండ్ చేసింది. బ్రహ్మంగారిమఠం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో నేడు కాలువను పరిశీలించటం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ మాట్లాడుతూ బ్రహ్మంగారు,ఈశ్వరీ దేవి దేవస్థానాలకు ఉత్తరం వైపున వాగును లక్షల రూపాయలు ఖర్చుచేసి సిమెంటుతో ఆధునికరించారని వర్షాలు వచ్చినప్పుడు పైనుండి వచ్చే వర్షపు నీరు దేవస్థానాల నుండి వచ్చే స్నానపుగదుల నీళ్లు ఎక్కడనిలబడకుండా కిందికి వెళ్లేందుకు కోసం కాలవను సిమెంట్ తో పూర్తి చేశారని ప్రస్తుతం కాలవ మొత్తం మురుగునీరు మద్యంసీసాలు, ఆర్ .యం .పి. హాస్పిటల్ లలో సిరంజీలు, ఐవి స్టేట్స్, న్యాడిల్స్, ఇంజక్షన్ వేల్స్ ఉన్నాయి. అలాగే కుళ్ళిపోయిన కూరగాయలు చెత్తా, చెదారము, మట్టి మశానంతో నిండిపోయి మురుగు నీరు కిందికి వెల్లలేక దుర్గందంతో కంపు కొడుతుందని ఈ ప్రాంతానికి వచ్చే భక్తులు ఈ వాసన భరించలేక ఈ దుర్గందాన్ని భరీంచలేక ముక్కుమూసుకుంటున్నారని అపరిశుభ్రతను చూసి చీదరించుకుంటున్నారని వారు తెలిపారు. అటువైపు నడవాలంటే ముక్కులకు కర్చీప్ తప్పనిసరిగా పెట్టుకోవాల్సిందేనని ప్రతేక అధికారిగా ఎంపిడిఓ ఉన్నప్పటికీ వారికి ఇవి కనిపించక పోవటం ఆశ్చర్యంగా ఉందని వారన్నారు. అటు పంచాయితీ అధికారులు ఇటు దేవస్థానం యాజమాన్యం పారిశుధ్యంపై ప్రత్యేకదృష్టి పెట్టకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో మురుగు పేరుకుపోయి భరించలేని దుర్వాసన వస్తోందని, ఆధ్యాత్మికత ఉట్టిపడే ప్రాంతంలో బెల్ట్ షాపులు, అపరిశు భ్రత తాండవిస్తూంటే భక్తులు, యాత్రికులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, మఠం యాజమాన్యం స్పందించి పరిసరాను శుభ్రతపై ప్రత్యేకశ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు సానా గోవిందస్వామి, హరి, రవణమ్మ, సుబ్బమ్మ, అజయ్ కుమార్, రాహుల్, గురు బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.


# శిరివెళ్లలో ఎస్ ఐ ఆర్ 100% పూర్తి తహసిల్దార్ విజయ శ్రీ



**శిరివెళ్ల,జులై 14.అక్షర టైమ్స్:-** భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు. శిరివెళ్ల మండలంలో ఎస్ ఐ ఆర్ ప్రక్రియను నేటితో 100% పూర్తి చేసినట్లు తహసిల్దార్ ఐ విజయశ్రీ పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా బిఎల్ సూపర్వైజర్లు ఇతర సిబ్బంది ద్వారా అధిక సమయం వెచ్చించి ప్రభుత్వం ఆదేశించిన నిర్ణిత గడువులోగా 100% పూర్తి చేశామన్నారు మండల పరిధిలో 62 పోలింగ్ కేంద్రాలు 62 మంది బిఎల్వోలు ఏడు మంది సూపర్వైజర్ల ద్వారా టార్గెట్ రీచ్ కావడానికి విశేష కృషి చేసినట్లు తహసిల్దార్ పేర్కొన్నారు. శిరివెళ్ల మండల వ్యాప్తంగా మొత్తం 48,116 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. బీఎల్ఓ (BLO)ల ఇంటింటి సందర్శన జూలై 24, 2026 వరకు పోలింగ్ కేంద్రాల పునర్వ్యవస్థీకరణ: జూలై 24, 2026 నాటికి పూర్తి చేయాలన్నారు. ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ (Draft Publication): జూలై 31, 2026 న విడుదల చేస్తామన్నారు.క్లెయిమ్‌లు మరియు అభ్యంతరాల దాఖలు జూలై 31, 2026 నుండి ఆగస్టు 30, 2026 వరకు గడువు క్లెయిమ్‌లు అభ్యంతరాల పరిష్కారం సెప్టెంబర్ 28, 2026 లోపు తుది ఓటర్ల జాబితా ప్రచురణ అక్టోబర్ 3, 2026 ఉంటుందని ఈ సందర్భంగా తహసిల్దార్ విజయశ్రీ పేర్కొన్నారు.

# పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని గండి క్షేత్రంలో ప్రత్యేక పూజలు

**జనసేన పార్టీ యువ నాయకుడు రౌతు నాగేంద్ర ఆధ్వర్యంలో పూజలు**



**వేంపల్లె,జూలై 14.అక్షర టైమ్స్:-** గండి క్షేత్రం శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు కొణిదెల పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ జనసేన పార్టీ యువ నాయకుడు రౌతు నాగేంద్ర ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అర్చనలు నిర్వహించి, పవన్ కళ్యాణ్ సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకుని ప్రజాసేవలో మరింత చురుకుగా కొనసాగాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అలాగే రాష్ట్ర ప్రజలకు సుఖశాంతులు, ఆయురారోగ్యాలు కలగాలని స్వామివారిని వేడుకున్నారు. పవన్ కళ్యాణ్ సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని తిరిగి ప్రజాసేవలో నిమగ్నం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గండి క్షేత్రం ఆలయ పాలకమండలి సభ్యుడు శ్రీనివాసులు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా సవరణకు పొడిగింపు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి

**జనసేన పార్టీ నిర్మాణ సారధుల సమాచార సేకరణ కమిటీ సభ్యులు దాసరి రవిశంకర్**



**వేంపల్లె,జూలై 14.అక్షర టైమ్స్:-** ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం గడువును ఈ నెల 24 వరకు పొడిగిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకుందని జనసేన పార్టీ కడప పార్లమెంట్ నిర్మాణ సారధుల సమాచార సేకరణ కమిటీ సభ్యులు దాసరి రవిశంకర్ తెలిపారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి విజ్ఞప్తి మేరకు కేంద్ర ఎన్నికల సంఘం సవరించిన షెడ్యూల్‌ను విడుదల చేసిందన్నారు. జూలై 24లోగా పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియ పూర్తవుతుందని, జూలై 31న ఓటర్ల ముసాయిదా జాబితాను విడుదల చేసి, ఆగస్టు 30 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలు స్వీకరిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా దాసరి రవిశంకర్ మాట్లాడుతూ, ప్రజలందరూ ఓటర్ల జాబితాలో తమ పేర్లను పరిశీలించుకుని, అవసరమైన సవరణలు, కొత్త ఓటరు నమోదుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రవిశంకర్ కోరారు.

# పారిశుద్ధ్య కార్మికుల భద్రత మనందరి బాధ్యత

**బద్వేల్ మున్సిపల్ కమీషనర్ ఎం.కృష్ణ**



**బద్వేల్,జులై 14.అక్షర టైమ్స్:-** పారిశుద్ధ్య కార్మికుల భద్రత మనందరి బాధ్యత అని బద్వేల్ మున్సిపల్ కమీషనర్ ఎం. కృష్ణ పేర్కొన్నారు. పారిశుద్ధ్య కార్మికుల భద్రత, గౌరవం, సంక్షేమాన్ని ప్రోత్సహించేందుకు నమస్తే డే సందర్భంగా బద్వేల్ పురపాలక సంఘం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కృష్ణ మాట్లాడుతూ యాంత్రీకృత పారిశుద్ధ్య వ్యవస్థల వినియోగాన్ని ప్రోత్సహించాలని,ప్రమాదకరమైన మానవ పారిశుద్ధ్య విధానాల నిర్మూలనపై అవగాహన కల్పించారు. వ్యక్తిగత రక్షణ పరికరాలు వినియోగం, భద్రతా ప్రమాణాలు మరియు అత్యవసర జాగ్రత్తలపై శిక్షణ ఇవ్వడం జరిగింది. పారిశుద్ధ్య కార్మికుల వృత్తి భద్రత, ఆరోగ్య పరిరక్షణ, నైపుణ్యాభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు.సురక్షిత పారిశుద్ధ్య వ్యవస్థలే ఆరోగ్యవంతమైన, పరిశుభ్రమైన సమాజానికి బలమైన పునాది అన్నారు.పరిశుభ్రమైన, సురక్షితమైన,ఆరోగ్యవంతమైన బద్వేల్ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు.ఈ కార్యక్రమంలో బద్వేల్ పురపాలక సంఘం ఇన్‌చార్జ్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ జి. రమణయ్య,నవజీవన్ సంస్థ, ప్రతినిధులు సంఘమిత్ర పెంచలయ్య, ప్రసాద్,షేక్ జహారా , మేస్త్రీలు, పారిశుద్ధ్య కార్మికులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఖరీఫ్ పంటలకు బీమా రక్షణ





**గోస్పాడు,జులై 14.అక్షర టైమ్స్:-** ఖరీఫ్ లో సాగు చేసిన పంటలకు ప్రభుత్వం ప్రధానమంత్రి ఫసల్ బీమా, వాతావరణ ఆధారిత బీమా వివిధ పంటలకు వర్తింపజేస్తూ మార్గదర్శకాలు విడుదల చేయడం జరిగిందని,పసురుపాడు గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో రైతులకు మండల వ్యవసాయ అధికారి స్వప్నిక రెడ్డి ,ఏడిఏ విజయ శేఖర్ తెలిపారు. ప్రధానమంత్రి ఫజల్ బీమా పథకం లో వరి (ఎకరాకు రూ 800) గ్రామం యూనిట్గా ,మొక్కజొన్న,( ఎకరాకు రూ 660) మినుము (రూ 190) కంది( రూ 400) మిరప (రూ 2880)మండలం యూనిట్గా సజ్జ ,కొర్ర(రూ 160), జొన్న(రూ 190)జిల్లా యూనిట్ గా ఉందని, ప్రీమియము చెల్లించి రైతులు పంట బీమా పథకంలో నమోదు చేయించుకోవాలని అలాగే వరి పంటకు ఆగస్టు 15వ తేదీ వరకు ,,ఇతర పంటలన్నిటికీ జూలై 31 వరకు గడువు ఉందని తెలిపారు ,అలాగే వాతావరణ ఆధారిత భీమా పథకంలో వేరుశనగ (రూ 560,) పత్తి (రూ 1600),అరటి (రూ 2750) పంటలు పొందుపరచడం జరిగిందని వాటి ప్రీమియం జులై 31వ తారీకు చివరి తేదీ అని రైతులు సమీప మీసేవ కేంద్రాలలో(జూజ) నమోదు చేయించుకోవాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ ఉమా,ఎంపీఓలు అంజనమ్మ, ఉష, ఏఈఓ రామకృష్ణ రైతులు పాల్గొన్నారు.

# నారా లోకేష్ ను కలిసిన సూర్యనారాయణ రెడ్డి



**బద్వేల్,జులై 14.అక్షర టైమ్స్:-** కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గంలో దాల్మియా రెండో సిమెంట్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రి నారా లోకేష్ ను కడప విమానాశ్రయం నందు బద్వేల్ టీడీపీ ఇంచార్జ్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి మర్యాద పూర్వకంగా కలసి స్వాగతం పలికారు.

# ఇంగలదహాల్ హాస్టల్ వార్డెన్ నియామకంపై ఆరోపణలు అవాస్తవం: మాదప్ప



**ఆదోని,జూలై 14.అక్షర టైమ్స్:-** ఇంగలదహాల్ బీసీ సంక్షేమ హాస్టల్‌లో వార్డెన్ నియామకంలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలకు ఎలాంటి వాస్తవం లేదని బీసీ వెల్ఫేర్ అసిస్టెంట్ అధికారి మాదప్ప స్పష్టం చేశారు. మంగళవారం ఆదోనిలోని బీసీ వెల్ఫేర్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ హాస్టళ్లలో వార్డెన్‌ల నియామకాలు పూర్తిగా ప్రభుత్వ నిబంధనల ప్రకారమే చేపట్టినట్లు తెలిపారు. ఇంగదహాల్ హాస్టల్ వార్డెన్‌గా పనిచేసిన శివుడు రెగ్యులర్ బాధ్యతలతో పాటు పెద్దహరివాణం హాస్టల్‌కు ఇన్‌చార్జిగా వ్యవహరించారని, ప్రమోషన్‌పై వెళ్లిపోవడంతో ఖాళీ ఏర్పడిందన్నారు. అనంతరం ఇంగల్దహాల్ హాస్టల్‌కు బీసీ బాలికల హాస్టల్ వార్డెన్ ఎల్లమ్మను, పెద్దహరివాణం హాస్టల్‌కు ఎస్సీ-1 హాస్టల్ వార్డెన్ నాగమద్దయ్యను ఇన్‌చార్జిలుగా నియమించినట్లు చెప్పారు. తరువాత ప్రమోషన్‌లో భాగంగా నాగరాజును పెద్దహరివాణం హాస్టల్‌కు రెగ్యులర్ వార్డెన్‌గా నియమించారని తెలిపారు. పరిపాలనా సౌలభ్యం దృష్ట్యా కలెక్టర్ అనుమతితో నాగరాజుకు ఇంగల్దహాల్ హాస్టల్ అదనపు బాధ్యతలు అప్పగించినట్లు వివరించారు. విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ప్రచారంలో ఉన్న అవకతవకల ఆరోపణలు పూర్తిగా నిరాధారమని, హాస్టళ్ల పరిపాలన పారదర్శకంగా కొనసాగుతోందని మాదప్ప పేర్కొన్నారు.

# ఎల్‌నీనో ప్రభావం.. రైతులు పంట బీమా చేయించుకోవాలి: టిడిపి జిల్లా అధ్యక్షురాలు కృష్ణమ్మ



**ఆదోని,జూలై 14.అక్షర టైమ్స్:-** ఎల్‌నీనో ప్రభావం నేపథ్యంలో ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నందున రైతులందరూ తప్పనిసరిగా పంట బీమా ప్రీమియం చెల్లించి పంట నమోదు చేసుకోవాలని కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ పిలుపునిచ్చారు. మంగళవారం మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. వ్యవసాయం ప్రకృతిపై ఆధారపడిన రంగమని, వర్షాభావం, ప్రకృతి వైపరీత్యాల వల్ల రైతులు నష్టపోయే పరిస్థితులు ఎదురవుతాయని తెలిపారు. అలాంటి సందర్భాల్లో పంట బీమా రైతులకు ఆర్థిక రక్షణ కల్పించే కీలక పథకమన్నారు. రైతులు గ్రామ వ్యవసాయ అధికారులు, రైతు సేవా కేంద్రాలు, బ్యాంకులను సంప్రదించి గడువులోపు పంట నమోదు పూర్తి చేసుకోవాలని సూచించారు. పంట నమోదు చేయని రైతులు బీమా పరిహారం, ప్రభుత్వ సహాయాన్ని కోల్పోయే అవకాశం ఉందని హెచ్చరించారు. రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మురళి, గోవర్ధన్, రవి, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పంటల బీమా ప్రీమియం చెల్లించాలి

### మండల వ్యవసాయ అధికారి బాల గంగాధర్ రెడ్డి

### ఈ-క్రాప్‌లో పంటల నమోదు పూర్తి చేసి బీమా ప్రీమియం చెల్లించాలని సూచన






**వేంపల్లె,జూలై14.అక్షర టైమ్స్:-** రైతులు ఈ-క్రాప్‌లో పంటలను తప్పనిసరిగా నమోదు చేసుకొని, పంటల బీమా ప్రీమియాన్ని చెల్లించాలని మండల వ్యవసాయ అధికారి బాల గంగాధర్ రెడ్డి సూచించారు. మంగళవారం టి.వెలమవారిపల్లి, బక్కన్నగారిపల్లి గ్రామాల్లో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన రైతులతో కలిసి పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి బాల గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. రైతులు వ్యవసాయ శాఖ సూచనలు పాటిస్తూ శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేయాలని సూచించారు. ఈ-క్రాప్‌లో పంటల నమోదు పూర్తి చేసి, బీమా ప్రీమియం చెల్లిస్తే ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టపోయిన సందర్భంలో బీమా ప్రయోజనం పొందే అవకాశం ఉంటుందన్నారు. అలాగే రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించి, సేంద్రీయ ఎరువులను ఉపయోగించడం ద్వారా నాణ్యమైన అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో విహెచ్ఏ హారిక, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# సూర్యనారాయణరెడ్డి సమక్షంలో కొంకుల రవి జన్మదిన వేడుకలు



**బద్వేల్,జులై14.అక్షర టైమ్స్:-** బద్వేల్ పట్టణానికి చెందిన టీడీపీ యువ నాయకులు కొంకుల రవి జన్మదిన వేడుకలు టీడీపీ ఇంచార్జ్ సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో కొంకుల రవి క్రియాశీలకంగా పని చేస్తున్నారన్నారు.కొంకుల రవి భవిష్యత్తులో గొప్ప స్థాయికి వెళ్లి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు ఎన్నో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

# నారా లోకేష్ ను కలిసిన జహంగీర్ భాష




**బద్వేల్,జులై14.అక్షర టైమ్స్:-** కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గంలో దాల్మియా రెండో సిమెంట్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రి నారా లోకేష్ ను కడప ఎయిర్ పోర్ట్ లో కడప పార్లమెంటు తెలుగు యువత ఉపాధ్యక్షులు జహంగీర్ భాష కలసి స్వాగతం పలికారు.

# పట్టణ శుభ్రతలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర కీలకం

### మున్సిపల్ కమిషనర్ బి శేషన్న



**నంద్యాల,జూలై14.అక్షర టైమ్స్:-** పట్టణ శుభ్రతలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర కీలకమని మున్సిపల్ కమిషనర్ బి. శేషన్న పేర్కొన్నారు. పట్టణంలో పలు ప్రాంతాల్లో కమిషనర్ మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ బి శేషన్న మాట్లాడుతూ పారిశు ద్ధ్య కార్మికులు అంకితభావంతో పని చేస్తున్నా రని తెలిపారు. ఇబ్బందులు ఎదురైనా, పరిక రాలు సక్రమంగా పని చేయకపోయినా.. అధి కారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. కాలనీల్లో నిర్ణీత సమ యంలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని ఆదేశించారు. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని కాలువల్లో వ్యర్థా లను తొలగించాలని పేర్కొన్నారు. కమిషనర్ వెంట మున్సిపల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్లు విక్రమ్. శభరిష్. శానిటేషన్ సూపరైజర్ లక్ష్మీనారాయణ. శివ ప్రసాద్ రెడ్డి. మున్సిపల్ సిబ్బంది. సచివాలయ సిబ్బంది ఉన్నారు.

# ఓటరు జాబితా సవరణలో పురోగతి జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా



**నంద్యాల,జూలై14.అక్షర టైమ్స్:-** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్--2026) జిల్లాలో విజయవంతంగా కొనసాగుతోందని నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఇంటింటి సర్వే ద్వారా ఓటరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, మరణించినవారి పేర్లు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు మారిన వారి వివరాలు, గైర్హాజరైన ఓటర్లు, ఇప్పటికే ఇతర ప్రాంతాల్లో నమోదు చేసుకున్న వారి వివరాలను గుర్తించి ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని ఆళ్లగడ్డ, కోవెలకుంట్ల, నందికొట్కూరు, నంద్యాల, బనగానపల్లె, డోన్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో మొత్తం 14,05,443 మంది ఓటర్లు ఉన్నారని వెల్లడించారు. ఇప్పటి వరకు నిర్వహించిన పరిశీలనలో 50,174 మంది మరణించిన ఓటర్లు (3.57 శాతం), 22,515 మంది గైర్హాజరు ఓటర్లు (1.60 శాతం), 56,307 మంది శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు మారిన ఓటర్లు (4.01 శాతం), 31,664 మంది ఇప్పటికే ఇతర ప్రాంతాల్లో ఓటరుగా నమోదు చేసుకున్నవారు (2.25 శాతం), 3,660 ఇతర కారణాలకు సంబంధించిన వివరాలు (0.26 శాతం) గుర్తించినట్లు తెలిపారు. ఓటరు జాబితా పూర్తిగా పారదర్శకంగా, తప్పులు లేకుండా రూపొందించడమే లక్ష్యంగా ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు అధికారులు, బీఎల్‌వోలు సమగ్రంగా పనిచేస్తున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటరు వివరాలను పరిశీలించి అవసరమైన సవరణలు, మార్పులు ఉంటే వెంటనే సంబంధిత బీఎల్‌వో లేదా ఎన్నికల అధికారులను సంప్రదించి నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రజల సహకారంతో జిల్లాలో ఖచ్చితమైన, విశ్వసనీయమైన ఓటరు జాబితా సిద్ధం చేయనున్నట్లు కలెక్టర్ జి. రాజకుమారి గణియా తెలిపారు.

# జర్నలిస్టులపై దాడిని ఉపేక్షించేది లేదు : ఎస్పి

### తిరుపతి జిల్లా ఏపిజెఎఫ్

### ఆధ్వర్యంలో ఎస్పీకి వినతి పత్రం



**తిరుపతిజూలై14.అక్షర టైమ్స్:-** జర్నలిస్టులపై జరిగిన దాడి విషయంలో ఎవ్వరిని ఉపేక్షించడం జరగదని తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఐపిఎస్ తెలిపారు.సోమవారం జర్నలిస్టుపై జరిగిన దాడి సందర్భంగా ఎస్పీకి ఆంధ్రపదేశ్ జర్నలిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ఇప్పటికే నిన్న జరిగిన సంఘటనకు కారకులైన వారిలో ఒకరిని అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. మరొకరిని గుర్తించడం జరిగిందని ఈ సాయంత్రం లోగా అతన్ని కూడా అరెస్టు చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు.జర్నలిస్టులపై జరిగిన దాడి ఫోటోలను వీడియోలను పరిశీలించడం జరిగిందని పూర్తి వివరాలు తనకు ఇప్పటికే అందాయని తెలిపారు. పరిశీలించిన తరువాత వీలైతే బాధ్యులైన వారిని మరికొందరిని కూడా అరెస్టు చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు.ఎస్పిని కలిసిన వారిలో ఆంధ్ర ప్రదేశ్ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దినేని హరిబాబు, జిల్లా అధ్యక్షులు అరవ జయపాల్, సెక్రటరీ హరిబాబు, ట్రెజరర్ శ్రీనివాసులు, మల్లెల వాణి, వైస్ ప్రెసిడెంట్ లు ప్రవీణ్ కుమార్, మనోహర్, హరిబాబు తదితరులు ఉన్నారు.

# నాగవరం జెడ్పీ హైస్కూల్‌లో మహిళల భద్రతపై అవగాహన సదస్సు







**చిట్వేల్,జూలై14.అక్షర టైమ్స్:-** తిరుపతి జిల్లా పోలీసు సూపరింటెండెంట్ మరియు రేణిగుంట డీఎస్పీ ఆదేశాల మేరకు, రైల్వే కోడూరు రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ డి.శ్రీనివాసులు పర్యవేక్షణలో, చిట్వేల్ మండలంలోని నాగవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మహిళల భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించబడింది.ఈ కార్యక్రమాన్ని చిట్వేల్ పోలీస్ స్టేషన్ సబ్-ఇన్‌స్పెక్టర్ ఎస్.వినోద్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రైల్వే కోడూరు రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ డి. శ్రీనివాసులు మాట్లాడుతూ, మహిళల భద్రత సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. మహిళలు ఎలాంటి వేధింపులు, బెదిరింపులు, గృహ హింస, లైంగిక వేధింపులు లేదా ఇతర నేరాలకు గురైన వెంటనే భయపడకుండా పోలీసులను సంప్రదించాలని సూచించారు. ప్రతి మహిళ తన హక్కులపై అవగాహన కలిగి ఉండాలని, చట్టం మహిళలకు సంపూర్ణ రక్షణ కల్పిస్తుందని తెలిపారు. ప్రస్తుతం సైబర్ నేరాలు అధికంగా జరుగుతున్న నేపథ్యంలో ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు మరియు మహిళలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అపరిచిత వ్యక్తులు పంపే లింకులు, వీడియో కాల్స్, ఓటీపీ లు, బ్యాంకు ఖాతా వివరాలు, ఎటిఎం పిన్ లు, పాస్‌వర్డ్ వంటి వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ వెల్లడించరాదని హెచ్చరించారు. సోషల్ మీడియా వేదికలైన ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్ తదితర మాధ్యమాలను బాధ్యతాయుతంగా వినియోగించాలని, వ్యక్తిగత ఫోటోలు, వీడియోలు, వ్యక్తిగత వివరాలను అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. అదేవిధంగా, యువత మరియు విద్యార్థులు గంజాయి, డ్రగ్స్, మద్యం వంటి మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. గంజాయి వినియోగం ఆరోగ్యాన్ని, విద్యను, కుటుంబ జీవితాన్ని మరియు భవిష్యత్తును నాశనం చేస్తుందని తెలిపారు. మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయం లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేసి సమాజాన్ని మత్తు పదార్థాల రహితంగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మహిళలు ప్రయాణాల సమయంలో భద్రతా జాగ్రత్తలు పాటించాలని, ముఖ్యంగా రాత్రి వేళల్లో ఒంటరిగా ప్రయాణించే సందర్భాల్లో కుటుంబ సభ్యులకు తమ ప్రయాణ వివరాలు తెలియజేయడం, వాహనం నంబర్‌ను నమోదు చేసుకోవడం, అవసరమైతే లైవ్ లొకేషన్‌ను షేర్ చేయడం వంటి చర్యలు తీసుకోవాలని సూచించారు.అత్యవసర పరిస్థితుల్లో వెంటనే 112 పోలీస్ ఎమర్జెన్సీ సర్వీస్, 181 మహిళల హెల్ప్‌లైన్ మరియు 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ సేవలను వినియోగించుకోవాలని వివరించారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930కు ఫిర్యాదు చేయడం ద్వారా ఆర్థిక నష్టాన్ని నివారించే అవకాశం ఉంటుందని తెలిపారు. విద్యార్థులు మంచి నడవడి, క్రమశిక్షణ, పరస్పర గౌరవ భావాన్ని అలవర్చుకోవాలని, మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. విద్యతో పాటు నైతిక విలువలు కూడా జీవితంలో ఎంతో ముఖ్యమని, యువత చెడు అలవాట్లు, మత్తు పదార్థాలు మరియు సైబర్ నేరాలకు దూరంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో చిట్వేల్ పోలీస్ స్టేషన్ సబ్-ఇన్‌స్పెక్టర్ ఎస్.వినోద్ కుమార్ మండల విద్యాశాఖ అధికారి ఖాజా మొహినుద్దీన్,ఏపీఎం చంద్రకళ,మండల ప్రజారోగ్య విస్తరణ అధికారి ధనలక్ష్మి,ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సురేఖారాణి వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, పోలీసు సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళా సంఘాల సభ్యులు, ఉపాధ్యాయులు మరియు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.



# మంత్రి నారా లోకేష్ ప్రొద్దుటూరు పర్యటన సమావేశ స్థలాన్ని పరిశీలిస్తున్న వక్ఫ్ బోర్డు స్టేట్ డైరెక్టర్ జాకీర్ అహ్మద్

**ప్రొద్దుటూరు,జూలై14.అక్షర టైమ్స్:-** రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ప్రొద్దుటూరు పర్యటిస్తున్న సందర్భంగా స్థానిక జమ్మలమడుగు బైపాస్ రోడ్డులోని తిమ్మయ్య కళ్యాణ మండపం సమీపాన ఏర్పాటు చేసిన సభా ప్రాంగణాన్ని మంగళవారం వక్ఫ్ బోర్డు డైరెక్టర్ బేపారి జాకీర్ అహ్మద్, ఆయన సోదరుడు టిడిపి నాయకుడు ఆరిఫ్ వారి అనుచరులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మంత్రిగా ప్రొద్దుటూరు నియోజకవర్గనికి మొదటిసారి ప్రొద్దుటూరులో కార్యకర్తల సమావేశానికి వస్తున్న సందర్భంగా ఆయనకు ఘన స్వాగతం పలికేందుకు పార్టీ కార్యకర్తలు, నాయకులు ప్రజలు విరివిరిగా భారీ సంఖ్యలో హాజరుకావాలని ఆయన సందర్భంగా పిలుపునిచ్చారు

# ఆపిల్? ప్రియులకు బంపర్? ఆఫర్?.. రూ.1,34,900 ఐఫోన్? కేవలం రూ.85,700కే..!




అమెజాన్ రిపబ్లిక్ డే సేల్ కొనసాగుతోంది. స్మార్ట్? ఫోన్?లపై భారీ తగ్గింపు అందిస్తోంది. అలాగే ఐఫోన్? ప్రియులకు బంపర్? ఆఫర్? ఉంది. రూ.1,34,900 విలువ చేసే ఐఫోన్? కేవలం 85,700 రూపాయలకే లభిస్తుంది. అంతేకాదు ఇతర మోడళ్లపై కూడా భారీ తగ్గింపుతో అందిస్తోంది..

ఈ సంవత్సరం అమెజాన్ రిపబ్లిక్ డే సేల్ ఐఫోన్ కొనుగోలుదారులకు గణనీయమైన ఉపశమనాన్ని అందిస్తుంది. ఆపిల్ తాజా ఐఫోన్లు ఇప్పుడు వాటి లాంచ్ ధరల కంటే చాలా తక్కువ ధరలకు అందుబాటులో ఉన్నాయి. ముఖ్యంగా ప్రైమ్ డిస్కౌంట్లు, ఎక్స్ఛేంజ్ ఆఫర్లు, బ్యాంక్ ఆఫర్లు ధరను మరింత తగ్గిస్తాయి. ఐఫోన్ 17 ప్రో నుండి ఐఫోన్ 17 ఎయిర్ వరకు ప్రతిదానిపై గణనీయమైన తగ్గింపు ధరతో అందుబాటులో ఉన్నాయి. ఆపిల్ ఫోన్లు మాత్రమే కాకుండా, ఇతర బ్రాండ్ల ఫోన్లు కూడా చౌకగా మారాయి. మీరు కొత్త స్మార్ట్?ఫోన్?ను కొనుగోలు చేయాలని ప్లాన్ చేస్తుంటే ఈ సేల్ మీకు ప్రయోజనకరంగా ఉండవచ్చు.

**అమెజాన్?లో ఐఫోన్ 17 ప్రో డీల్స్:**

ఐఫోన్ 17 ప్రో 256+దీ వేరియంట్ అమెజాన్?లో గణనీయమైన ధర తగ్గింపును పొందింది. దీని అసలు ధర రూ.1,34,900. ప్రైమ్ సభ్యులకు రూ.6,500 ప్రత్యక్ష తగ్గింపు లభిస్తుంది. ఎక్స్ఛేంజ్, బ్యాంక్ ఆఫర్లు ధరను మరింత తగ్గిస్తాయి. మంచి స్థితిలో ఉన్న పాత ఐఫోన్?లు మంచి ఎక్స్ఛేంజ్ విలువను అందిస్తున్నాయి. అన్ని ఆఫర్?లను కలిపితే, దాని ప్రభావవంతమైన ధర రూ.85,700కి తగ్గుతుంది. అంటే రూ.49,200 వరకు తగ్గింపు పొందవచ్చు.

**ఎక్స్ఛేంజ్ నుండి ధర ఎలా తగ్గుతోంది?**

మీకు పాత ఐఫోన్ ఉంటే ఎక్స్ఛేంజ్ ఆఫర్లు చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. అమెజాన్ వేల రూపాయల విలువైన మంచి కండిషన్ ఫోన్?లను అందిస్తోంది. అదనంగా ాదీ× క్రెడిట్ కార్డ్ చెల్లింపులపై రూ. 3,500 అదనపు తక్షణ తగ్గింపు అందుబాటులో ఉంది. ఎక్స్ఛేంజ్, బ్యాంక్ ఆఫర్?లను కలపడం వల్ల మొత్తం ధర గణనీయంగా తగ్గుతుంది. అందుకే ఖరీదైన ఫ్లాగ్?షిప్ ఫోన్?లు ఇప్పుడు మధ్యస్థ ధరల చుట్టూ అందుబాటులో ఉన్నాయి. సరైన సమయంలో సరైన ఆఫర్?ను ఎంచుకోవడం చాలా ముఖ్యం.

**ఐఫోన్ 17 ఎయిర్ పై భారీ ఆదా:**

ఈ సేల్?లో ఐఫోన్ 17 ఎయిర్ కూడా ఆకర్షణీయమైన ధరకు అందుబాటులో ఉంది. దీని లాంచ్ ధర రూ.1,19,900. ఇప్పుడు ఇది అమెజాన్?లో సుమారు రూ.91,249కి అందుబాటులో ఉంది. ప్రైమ్ సభ్యులు అదనంగా రూ.3,000 తగ్గింపును పొందుతున్నారు. ఎంపిక చేసిన బ్యాంక్ కార్డ్?లపై రూ.750 వరకు ప్రత్యేక తగ్గింపు కూడా అందుబాటులో ఉంది. మొత్తంమీద ఈ ఫోన్?లో సుమారు రూ.28,741 తగ్గింపు పొందవచ్చు.

**ఇతర ఐఫోన్ మోడళ్లపై ఆఫర్లు:**

రిపబ్లిక్ డే సేల్ సందర్భంగా పాత ఐఫోన్ మోడల్స్ కూడా డిస్కౌంట్లను పొందుతున్నాయి. ఐఫోన్ 17 ప్రో మ్యాక్స్ ధర రూ.1,40,400కి పడిపోయింది. ఐఫోన్ 15 ఇప్పుడు రూ.69,900కి అందుబాటులో ఉంది. బ్యాంక్ డిస్కౌంట్లు, కూపన్లు ధరను మరింత తగ్గించవచ్చు. కొత్త, కొంచెం పాత మోడల్?ను కొనుగోలు చేయాలనుకునే వినియోగదారులకు ఇది మంచి అవకాశం. మొదటిసారి ఆపిల్ ఫోన్ కొనుగోలుదారులు కూడా ప్రయోజనం పొందవచ్చు.